epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 161 | బుధవారం | 20.11.2024



# ఓరుగల్లు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- కుట్రలు చేస్తే ఊచలు లెక్కపెట్టిస్తం
- వరంగల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**వరంగల్, మన చౌరాస్తా :**

వరంగల్ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని.. ఓరుగల్లును మహానగరంగా మార్చే వరకు తాను నిద్రపోనని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం అన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. ఏడాది పాలన పూర్తి సందర్భంగా హనుమకొండ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు. తొలుత కాళోజీ కళా క్షేత్రాన్ని ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సందర్శించారు. అక్కడి నుంచి నేరుగా ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకున్నారు. ముందుగా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఒక్కొక్కటిగా ముందుకు సాగుతూ అన్ని పరిశీలించారు. వారితో మాట్లాడుతూ.. వారితో సెల్ఫీలు దిగుతూ ముందుకు కదిలారు. స్టేజీ మీదకు వెళ్లి ఇందిరా జయంతి సందర్భంగా పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ.. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణ లో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. ‘‘వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ. 2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం’’ అని సీఎం ప్రకటించారు.

## కేసీఆర్ అసెంబ్లీకి రా..

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.

## కిషన్ రెడ్డి గులాంగిరి..!

తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీ కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, మంత్రి జూపల్లి కృష్ణరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# General News

















Local News



# కరాటేతో ఆత్మరక్షణ

**జనగామ, మన చౌరాస్తా :** రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ పేరిట ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ కార్యక్రమం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలతో డీఈఓ రాము, జీసీడీవో గౌసియా బేగం ఆధ్వర్యంలో ఎంఈఓ విష్ణుమూర్తి పర్యవేక్షణలో లింగాల ఘనపురం మండలంలోని లింగాల ఘనపురం జడ్పీ హెచ్ ఎస్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్, స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న మూడు నెలల శిక్షణ కార్యక్రమాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆపద సమయాల్లో తమను తాము రక్షించుకొనే ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యారాణి, కెజిబివి పీఈటీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# పుస్త పఠనంతో జ్ఞానాభివృద్ధి

**చేర్యాల, మన చౌరాస్తా :** విద్యార్థుల జ్ఞానాభివృద్ధికి పుస్తకాలు ఎంతో దోహదం చేస్తాయని మండలంలోని కడవెరుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర రావు అన్నారు. మంగళవారం పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాలకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. పాఠశాల గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. బాల సాహిత్య పఠనం పిల్లలకు ఆనందాన్నిఇస్తుందని దాన్ని విద్యార్థులు చదవాలని తెలుగు ఉపాధ్యాయుడు గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ సలహా ఇచ్చారు. అనంతరం పత్తిపాక ఫౌండేషన్ గరిపెల్లి ట్రస్ట్ ద్వారా నిర్వహించిన అవ్వా తాతలకు ఉత్తరం రాద్దాం రండి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, బాలల దినోత్సవ విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, కృష్ణమూర్తి, రామకృష్ణ, లింగయ్య, మమత, అరుణ, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులుగా..

**బోథ్, మన చౌరాస్తా :** వారు విద్యార్థులే... కాని తమ సహ విద్యార్థులకు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. బోథ్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలికలు బోథ్ లో మంగళవారం సెల్ఫ్ గవర్నమెంట్ డే వేడుకల సందర్భంగా ఈ దృశ్యం కనిపించింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కే.పోశెట్టి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలు గురించి విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే లక్ష్యసాధనతో చదవాలని అన్నారు. బోథ్ గురుకులం రాష్ట్రంలోనే మంచి కళాశాలని మునుముందు ఇంకా కళశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.సంగీత మాట్లాడుతూ బోథ్ ప్రాంత బిడ్డగా క పాఠశాలను ఉన్నతంగా రాష్ట్రంలోనే మంచి కళాశాలగా రూపొందించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ముస్త్యాలలో రోడ్డు ప్రమాదం

## అక్కడికక్కడే ఇద్దరు మృతి


దూసరి సాయిలు ఏనుగుల కరుణాకర్

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామానికి కట్కూరు గ్రామానికి చెందినటువంటి ఏనుగుల కరుణాకర్, దూసరి సాయిలు చేర్యాల నుంచి బైక్ పై స్వగ్రామానికి వెళ్తుండగా ముస్త్యాల గ్రామం ప్రగతి స్కూల్ దగ్గర కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు.




# ప్రజా సంకల్పం కోసమే దీక్ష

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల ప్రాంత ప్రజాసంకల్పమైన డివిజన్ ఏర్పాటు కోసమే జేఏసీ ఆధ్వర్యంలో ప్రజా సంకల్ప దీక్ష చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డివిజన్ కోసం పది సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్షను పట్టించుకోలేదని అన్నారు. అశాస్త్రీయంగా చేర్యాలను విభజించి పనులకు వివిధ ప్రాంతాలకు ప్రజలు వెళ్లే దుస్థితి తీసుకువచ్చారని అన్నారు. డివిజన్ అవసరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లే విధంగా జేఏసీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్టు అందులో భాగంగానే ఈ నెల 30న చేర్యాల పట్టణంలోని అంగడి బజారు వద్ద ప్రజాసంకల్ప దీక్ష చేస్తున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నరసింహాచారి, కత్తుల భాస్కర్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, కత్తుల నరసింహారెడ్డి, మల్లిగారి నరసింహులు, రంగు రాజయ్య తదితరులుపాల్గొన్నారు.




# రైతు వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి

జనగామ, మన చౌరాస్తా : సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ అఖిలభారత కమిటీల పిలుపుల భాగంగా జనగామ జిల్లా వ్యాప్తంగా నవంబర్ 19, 20 తేదీల్లో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించాయి. రైతాంగ, కార్మిక వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జనగామ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ జగన్ అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పి ఉపేందర్, బేజ్జరబోయిన మల్లేష్, బండ సత్తయ్య, సిహెచ్ శ్రీకాంత్, ఎస్ ప్రభాకర్ రెడ్డి, బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

Local News

# కళాశాలలను తనిఖీ చేసిన డీఐఈవో

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణంలోని గౌతమి ఒకేషనల్ జూనియర్ కళాశాల, సుమిత్ర జూనియర్ ఒకేషనల్ కళాశాల, శ్రీవింధ్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలను మంగళవారం సిద్దిపేట డిఐఈఓ రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని అడ్మిషన్ రిజిస్టర్, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, విద్యార్థుల సర్టిఫికెట్స్, ల్యాబ్ లను తదితరాలను పరిశీలించి, ప్రిన్సిపాల్ లకు అకాడమిక్ విషయాల్లో సలహాలు ఇచ్చారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సరైన ప్రణాళికతో పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని, మంచి ఫలితాలు సాధించాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని నైతిక విలువలను పాటించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ కార్యాలయ సూపరింటెండెంట్ మూర్తి,ఆఫీసు సిబ్బంది ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు పంతుల శివశంకర్, బెజాడి రాం రెడ్డి, మన్నె సత్య వర్ధన్ తదితరులున్నారు.






## సీపీఎం ధర్నాను జయప్రదం చేయండి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా నడిపిస్తున్న బెల్ట్ షాపులను నియంత్రించాలని సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి కళ్యాణం లింగం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జోగు ప్రకాష్ హాజరై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో జనగామ పట్టణంలో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. వాటికి అడ్డు అదుపు లేకుండా నడుస్తున్న బెల్ట్ షాపులను వెంటనే నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 21న ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బండ సౌందర్య, ఎర్ర రజిత, అంజమ్మ కొమ్మగళ్ళ మణి, పద్మ, ఏసుల కమల, రజియా తదితరులు పాల్గొన్నారు.

## గర్జన పోస్టర్ విడుదల

బోథ్, మన చౌరాస్తా : డిసెంబర్ 1న చేపట్టబోతున్న చలో హైదరాబాద్ పోస్టర్లను మంగళవారం మాలలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోథ్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాలల సంక్షేమ సంఘం అధ్యక్షులు కొప్పుల రమేష్, ఉపాధ్యక్షులు సుధీర్ సుభాష్, గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న, అశోక్, మొట్ట కిరణ్ కుమార్, బోథ్ మండల అధ్యక్షుడు ఎల్క రాజు ప్రధాన కార్యదర్శి మొరుగు ప్రభాకర్, కోశాధికారి లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ మునేశ్వర్, సోమన్న, బూర్తుల స్వామి, మద్దెల మహేష్, అమృత్ రావు, భత్తుల రమేష్, రమణయ్య, భూషణ సుదర్శన్ పాల్గొన్నారు.



## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ఒక వ్యక్తి మద్యానికి బానిసై భార్య మందలించినందుకు క్షణికావేశం లో గడ్డి మందు తాగి మరణించిన సంఘటన కొన్నే గ్రామంలో జరిగింది.కొన్ని గ్రామానికి చెందిన అచ్చిన బీరయ్య,70 సంవత్సరాలు అనే వ్యక్తి కొంతకాలం నుంచి మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. నవంబర్ 4 వ తేదీన భార్య కొమరమ్మ తన పెద్దకొడుకు వద్దకు హైదరాబాద్ వెళ్లగా మృతుడు ఇంటి వద్దనే ఉండి మద్యం మత్తులో తన భార్య మందలించినందుకు గడ్డి మందు తాగి పడుకోగా అది గమనించిన తన చిన్న కొడుకు హుటాహుటిన జనగామ ఆసుపత్రికి తరలించి రెండు రోజులు చికిత్స అనంతరం గాంధీ హాస్పిటల్ సికందరాబాద్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తేదీ ఈ రోజు మరణించాడు.మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ధాన్యం కొనుగోలుపై రివ్యూ

**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంత కుమారి జనగాం జిల్లా కలెక్టరెట్ కి విచ్చేయగా... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ మాధురి షా లు పూల బొకే తో కి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో ధాన్యం కొనుగోలు, సమగ్ర సర్వే గురించి వివరాలను కలెక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో సాఫిగా కొనసాగుతుందని... చెల్లింపులు కూడా ఎప్పటికప్పుడు అయ్యేలా చూడాలన్నారు. జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, సమగ్ర సర్వే పురోగతి పైన చీఫ్ సెక్రటరీ సంతృప్తి వ్యక్తం చేశారు.



## ఝూన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తి

**బోథ్, మన చౌరాస్తా :** రాణి ఝూన్సీ లక్ష్మీ బాయి ప్రతీ విద్యార్థినికి స్ఫూర్తి అని వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ ఇస్తారి అన్నారు. మంగళవారం లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ బ్రిటిష్ వారిపై పోరాడిన తొలితరం మహిళా స్వాతంత్య సమరయోధురాలు ఝూన్సీ లక్ష్మీబాయి అని, వారి స్వాతంత్ర్య పోరాట ప్రతిమ ప్రతీ మహిళకు ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య, కోస్మెట్ శుద్ధోధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన మైనార్టీ విద్యార్థి

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రానికి చెందిన కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలుర1) విద్యార్థి రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఎస్. జి .ఎఫ్.ఐ. అండర్19 విభాగంలో ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన సెపక్ తక్రా క్రీడలో మైనార్టీ కళాశాల విద్యార్థి ఎం. శ్రీశాంత్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ని సాధించాడు. ఈ సందర్భంగా జనగామ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ బాబు, కోఆర్డినేటర్ ఐ వీరస్వామి, అధ్యాపక బృందం పీడీ రాజు తదితరులు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా బి.రవీందర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని అన్నారు.

